

"ఒక కథ చెప్పనా?" అన్నాడు సారథి.

వసంత మాట్లాడకుండా అటు తిరిగి పడుకుంది.

సారథికూడా అటే తిరిగాడు. "పోనీ, నీకయినా చెప్పనా, చందమామా!"

"ఊఁ" అని వినిపించింది. అదీ విసుగ్గా.

"ఊఁ అంటే సరిపోతుందా? ఉ ఊలు ఎన్నో కొట్టాలి."

"సరేనండి, బాబూ, చెప్పండి!" అంది చిరాకు నణుచుకుంటూ వసంత.

"నిన్నెవరడిగారని ఈ చిరాకు! ఇందాకా ఆకాశంలో చందమామ ఊఁ అన్నాడు. చెబుదామనుకుంటున్నాను. మధ్య నీకేం?"

"విక్రమార్కుడి కథలలో చీరను భేతాళుడు ఆవహించి పలికినట్లు చందమామనుకూడా పలకరించే సాధన ఏమయినా ఉందా?" అని ఆలోచిస్తూ అన్నాడు సారథి.

నిండువెన్నెల్లో డాబామీద మంచం వేసుకుని పడుకున్నారు సారథి, వసంత. కొబ్బరిచెట్టు సన్నని ఆకుల్లోంచి చంద్రుడుచూసి చిన్నగా నవ్వుకుంటున్నాడు.

పిండి ఆరబోసినట్టు వెన్నెల.

చక్కటి ప్రశాంత వాతావరణం. ఊరంతా మాటు మణిగినవేళ. మౌనం వహించిన వేళ. మౌనం వహించిన వసంతను ఎలా పలకరించాలో రిహార్సల్ చేసుకుంటున్నాడు సారథి.

వసంత కోపకారణం సారథికి తెలియనిదికాదు. చింపిన కవరు. లోపల ముత్యాలకోవలో పొందికగా అందమైన దస్తూరీ.

"శ్రీ సారథిగారికి . . ."

వ్రాసిందెవరూ? ఇంకెవరూ? అక్షరాలంతటి అందమైనదీ అయిన రాధ!

సారథి ప్రస్తుతంలోకి వచ్చాడు. వసంత మోచేతి మీద మోము ఆనించి చంద్రుడివైపు చూస్తోంది.

"ఏమిటయ్యా, పరాయిమగాడా, ఈవాళ కూరలో నీ అమృతాన్నంతా ఇలా వంపేశావు? అసలు పరాయి మగాడివి... నీ ఎదటపడి దొడ్లో వంట చెయ్యటం వసంతతప్పు. వసంతను చూస్తూ. . ."

"ఛ!" సారథి పూర్తిచెయ్యనేలేదు. వసంత చెయ్యివచ్చి సారథినోటిని మూసేసింది. ఎంత దాచినా వసంత నవ్వు బిగబట్టిన పెదవులనుండి మెరుస్తోంది.

వెనక్కి పడుకుని వసంతను దగ్గిరికి లాక్కున్నాడు సారథి. అతని నొక్కులజుట్టులో ఆమె వేళ్ళు కదులుతున్నాయి.

చంద్రబింబంలాంటి అందమైన, అమాయికమైన మొహం. తీర్చినట్లున్న కనుబొమ్మలు. కింద కాటుకకళ్ళు. సంధానించిన మన్మథబాణాల్లా శరవేగంతో వెలువడే చిలిపిచూపుల తూపులు. మెరిసే నిండు కుంకుమబొట్టు. కిందపెదవిని అతిశయంగా నొక్కి ఉంచిన పన్ను. రాకేం చేస్తుంది కవిత్వం!

"వసంతా! నిన్ను చూసి సిగ్గుపడి మేఘాలచాటుకి తప్పుకోడేం—మరీ, అంత సిగ్గు లేకుండా ఆకాశంలోంచి చూస్తూ? ఇలా నా ఒళ్ళోదాక్కో! దిష్టి తగలగలదు" అన్నాడు సారథి.

"ఇకచాలు, బాబూ, మీ వర్ణన. బోరుకొడుతూంది. కథ చెప్పండి."

"అయితే రాజీకి వచ్చినట్లేనా?"

"ఊహూఁ! ఆ సంగతి ఏదో తేలేదాకా రాజీప్రసక్తి తీసుకునిరాబడదు!" మొండిగా అంది వసంత.

"సరే, ఏం చేస్తాం? ఈ చీకట్లో నీ మొహం బాగా కనపడటంలేదు. పూర్వకాలంలో రాజుల అంతఃపురాల్లో రత్నాలలా అవి పొదిగేవారట వెలుగుకోసం. కాస్తవెలుగు సృష్టిద్దూ!" అన్నాడు సారథి.

"నవ్వితే నవరత్నాలా? పోదురూ బడాయి!" ఫక్కున నవ్వింది వసంత. "ఇక ఆ పాత హాస్యాలు కట్టిపెట్టి కథ చెప్పండి."

"ఓహో అంత విసుగేలనే కలికీ!"

ఆపైన వసంత తర్జని చూసి ఇక మర్యాద దక్కదని "రెడీ!" అన్నాడు పార్థసారథి.

# విరిగిన అలలు

## నందుల వెంకటేశ్వరరావు

బి. ఎ. పాసయి ఖాళీగా ఉన్నరోజులు. "ఆ ఖాళీ దేనికి? టైపు, షార్టుహేండు నేర్చుకో!" అన్నారు నాన్న. ఉన్న ఊరికి ఆరుమైళ్ళ దూరాన బస్తీలో ప్రతిరోజూ సైకిల్‌మీద కుస్తీ పట్టవలసివచ్చేది. దీనికితోడు మన దైనందిన కార్యక్రమాలకు అంతరాయం కలగడం మొదలుపెట్టింది. తెల్లవారగట్లే లేచి దండాలు, బస్కీలు కొట్టి బామ్మ రహస్యంగా ఇచ్చిన కాఫీతో కుదుటపడి, ఏడింటికి సైకిల్ పుచ్చుకుని నిస్పత్తువగా నిలబడేవాణ్ణి. అంటే ఏం లేదు, నిరాశగా మొహం పెట్టి.

ఆ వదనం చూసి బామ్మ విలవిల్లాడిపోయేది. నా మనస్సెప్పుడూ పల్లెటూరి స్నేహితులమధ్య, వరిచేలు, తాటితోపులు, చెరుకుగడలు, పల్లెపడుచులు, పాటలు — వీటిమధ్య విహరించి బలవంతాన బడికి వెళ్ళవలసివచ్చే బండబ్బాయి మనస్సులా ఎదురుతిరిగేది.

"అదిగో, వసంతా, నిద్రపోతున్నావు. చూడలేదను కుంటున్నావు కదూ? దొంగా!"

"లేదు, చెప్పండి!"

"మరయితే 'ఊఁ' ఏది?"

"ఊఁ."

నాలుగు రోజు లిలాగ బామ్మఎదట వేషం వేశాక, అయిదో రోజున పట్నంనుంచి పదకొండు గంటలవేళ వచ్చిరావడంతోనే బామ్మముందర చాపచుట్టలా వాలి పోయాను.

పాపమా వెర్రిబాగుల బ్లడ్‌ప్రెషర్ ముసలిది ఒళ్ళంతా తడువుతూ "ఏమిట్రా! ఏం జరిగిందిరా, పార్థూ. చెప్పరా. అమ్మో! ఇంతలా వడిలిపోయా వేమిరా! ఏం చదువులో, ఏం లోకమో, పార్థూ!" అని కంగారుపడటం మొదలుపెట్టింది.

ఆవిడకి నేనంటే అభిమానం! దానికి మొదటి కారణం వాళ్ళాయన పేరు. రెండు మనము పార్థసారథి. అంటే అర్జునుని రథసారథి శ్రీ కృష్ణపరమాత్మలం.

కాస్సేపలా బ్రతిమాలించుకుని "నీకు తెలీదే, బామ్మా! చలికాలమైనా ఎండ ఇంతలా మాడ్చేస్తూందా! శోష వచ్చి పడిపోయానే, బామ్మా!" అనేవాణ్ణి.

"అమ్మ నాయనో! ప్రతిరోజూ బయల్దేరేముందు చూస్తూనేఉన్నాను. బిడ్డ బయల్దేరడమే తోటకూర కాడలా వాడిపోయి ఉండేవాడు" అనేది నా కేసి చూసి.

"అవునురా, ఆ బి. ఎ. పరీక్ష ఇస్తే చాలదురా! ఇంకా ఇవన్నీ చదవాల్రా?" అనేది.

"నాన్న చదవమంటున్నాడే, బామ్మా" అని అటూ ఇటూ చూసి, "ఇవాళ ఇంత రక్తం పడిందే, బామ్మా!" అన్నాను చెయ్యి దొప్పలాచేసి నీరసంగా, నెమ్మదిగా.

ఆవిడ బ్లడ్‌ప్రెషర్ ఎక్కువై గుండెలు బాదుకుంది. ఆవేశంలో శివతాండవం చేసింది. "ఇవాళ రానీ వాడి సంగతి తేల్చేస్తాను! బిడ్డకు ఎంత కష్టం ఎంత కష్టం!" అని ఊగిపోతూ, "రా నాయనా! అన్నం తిందువుగాని!" అని ప్రేమతో తీసుకువెళ్ళింది.

నాన్నతో ధైర్యంగా ఏదీ చెప్పలేని నేను, ఏదైనా బామ్మతో చెబుతాను. నేను నాన్నముందు ఎంత పిల్లినో, నాన్న బామ్మముందు అంత పిల్లి!

నాన్న పొలంనుండి రాగానే బామ్మ విరుచుకు పడింది. ఎన్నెన్నో మాటలంది. చివరికి బిడ్డను తనకు కాకుండా చేస్తున్నావని తిట్టిపోసింది.

"అసలా బి. ఎ. పరీక్ష ఇచ్చాడు. పాసయాడుగా. చాలదూ? ఇంకా దేనికి చదువులు?" అంది లాపాయింటు తీస్తున్నట్టు.

"ఆఁ! అంట్లు తోముకోమను. అయినా దానికీ పనికి రాడు వీడు!" చిరాకు అణుచుకుంటూ అన్నారు నాన్న.

నేను ముసుగుతన్ని గదిలో గుర్రుపెడుతూ రాబోయే ప్రళయానికి ఎదురుచూస్తున్నాను.

ఆవళంగా నాన్నా, బామ్మా తెగ వాదించుకున్నారు.

"అయితే ఏం చెయ్యమంటావే వీణ్ణి? పెళ్ళి చెయ్యమంటావా? వీడు పిండాకూడు తేలేడు. పోనీ, వీడి కా పిండాకూడు తగలేసేదాన్ని చూద్దామంటే దానికి పిండాకూడు వండి తగలెయ్యలేడు!" అన్నారు నాన్న.

"ఏమిట్రా పిండాకూడు, పిండాకూడంటావు మాటి మాటికీ? మా నాయన బంగారునాయన!" అంది బామ్మ. "అయినా వాడి ఆస్తి పిత్రార్జితం. అది గుర్తుంచుకో!" అని ఎద్దేవా చేసింది.

"అయితే ఇంకేం? ఇద్దరూ ఉట్టిగట్టుకు ఊరేగండి! ఇంతకీ, ఏడీ ఆ చవట! ఆస్తి ఏమైనా భాగాలు చెయ్యమంటున్నాడా ఏం?" అన్నారు నాన్న.

ఆయన అసలే అగ్నిహోత్రావధాని. నేను తప్పించుకోవడ మెలాగో తెలియక ముసుగులోనే చెమటలు పట్టేస్తుంటే సతమతమవుతున్నాను.

"ఆ పాపం వాడికి చుట్టకు. వాడేం నీలాకాదు. ఇంతవరకూ అలిసి, తోటకూరలా వాడి వచ్చాడు నా బాబు. సరేలే. ఆయన పేరు పెట్టి మంచి నిరవాకం చేశావు! నే బ్రతికుండగా ఆయన పేరుమీద తిట్లు వినవలసివచ్చింది." బామ్మ బుడిబుడిదీర్ఘాలు ఆరంభించింది.

నాకు జ్వరం తగిలినట్లయింది. ఇంత గొడవ అవుతుందని తెలిస్తే మాట్లాడకనేపోదును.

నాన్న ఏమీ తోచక, చిరాకుగా అటూ ఇటూ పచార్లుచేసి బయటికి వెళ్ళిపోయారు.

వసంత ఫక్కున నవ్వింది హేళనగా.

కోపం వచ్చింది సారథికి. వెక్కిరింతగా అన్నాడు: "ఓ అమ్మాయిగారికిట రెండు కళ్ళుట! ఒక ముక్కుట. ఒక నోరుట! ముప్పైఒక్క పళ్ళుట!"

ఉక్రోషం వచ్చింది వసంతకి. "నాకు మీ కథేమీ అక్కరలేదు. నే పోతున్నా!"

"ఆగవోయ్, వసంతా! ఇంత కోపమైతే ఎలా? నా కెంత బాధో తెలుసా!" సారథి రాజీపడ్డాడు.

నాలుగు రోజులు బిక్కుబిక్కుమని గడిచాయి. అయిదో రోజు బయటికి పోబోతూ వసారాలో ఉన్న నాన్నను గమనించలేదు.

"ఒరేయ్! ఇలా రా!" అనేసరికి చేసిన పొరపాటు తెలిసివచ్చింది. పిల్లిలా అంగలు వేసుకుంటూ వెనక్కి వెళ్ళాను.

"పెళ్ళి కావాలని ఏడిచావటగా మీ బామ్మతో." కాగితాలు చూస్తూ అన్నారు.

నేనేమీ మాట్లాడలేదు.

అయిదు నిమిషా లలా గడిచాయి. తల పైకెత్తి మళ్ళీ అన్నారు: "హైదరాబాదు మామయ్య ఉత్తరం రాశాడు నీ కేదో ఉద్యోగం వేయిస్తానని. బట్టలు సర్దుకో. ఇక్కడయితే నీకు, మీ బామ్మకు సమాధానం చెప్పలేం! నీకుకూడా బాధ్యత అనేది ఒకటి తెలిసి రావాలి."

నేను బిక్కచచ్చి తల ఊపి బయటపడ్డాను.

"భలే ధైర్యవంతులేనే! మీ నాన్నగారి ఝూంకారం చూసి అందులో నూరోవంతైనా ఉండకపోతుందా అని నేను చేసుకున్నాను మిమ్మల్ని" అంది వసంత.

"నిజమే. ఇద్దరం మోసపోయాం. నువ్వు వినలేదా, వసంతా! పులి కడుపున మేక పుట్టును. మేక కడుపున పులి పుట్టును. మా నాన్న ఝూంకారం చూసి అందులో నూరో వంతైనా ఉండకపోతుందా అని ఆశించి నువ్వు నన్ను పెళ్ళాడావు. మీ నాన్న అతివినయం చూసి అందులో వెయ్యోవంతైనా ఉండకపోతుందా అని ఆశించి నేను నిన్ను పెళ్ళాడాను. కాని, జరిగింది తారుమారు. వసంతా! ఇద్దరం మోసపోయాం." హేళనగా నవ్వుతూ అన్నాడు సారథి.

"అవునులెండి. నేను రాక్షసిని. అంతేనా?" కోపంగా అంది వసంత.

"అదెలా ఉంటుందో చూడలేదుగాని మా నాన్న, బామ్మలకంటె పెద్దదానివే!" సారథి చిలిపిగా చూశాడు.

"మీ కథా, గిథా నా కక్కరలేదు." కోపంగా అటు తిరిగి పడుకుంది వసంత.

"పోనీ, నీకయినా చెబుతాను పట్టవయ్యా! మా సఖి అలిగింది. అయినా నీ వెన్నెల్లో వేడి ఆవిడ వేడివేడి నిట్టూర్పులముం దెంత!" అంటూ చందమామ వైపు తిరిగాడు సారథి.

* * *

నాలుగు రోజులు గడిచిన తరవాత "శుక్రవారమూ నాడూ శుభదినమందునా న న నా" అని హైదరాబాదు

అలలు పొంగడం సహజం - విరగటమూ సహజమే. విరిగిన అలలు మరలా పొంగడం అంతకన్న సహజం. అలలకి ఆలంబన అయిన నీరు గాలికి, ఒత్తిడికీ అలా పరిభ్రమించక తప్పదు. మనిషి జీవితంలోనూ అలలు తప్పవు. అవి విరగకనూ తప్పదు. విరిగినవి మరల అలలుగా పొంగకనూ తప్పదు. అలల హృదయంలో దాగిన నీరు, మనిషి హృదయంలో దాగిన మమత ఒకటేనేమో!!

ఆదరాబాదరగా పరిగెత్తవలిసిన అవసరం కలిగింది.

కళ్ళవెంట నీరు తిరగగా పెట్టె, బెడ్డింగు కంపార్టుమెంటులో పడేసి కిందికి దిగివచ్చాను. బామ్మతో గాని, తదితరులతోగాని మాట్లాడుతుండగా నాన్న మిర్రి మిర్రి చూశాడు. నేను లెక్కచెయ్యలేదు.

"చూశావే, బామ్మా, మళ్ళీ వచ్చేనాటికి ఇలా సన్నగా ఈనిపుల్లలా అయిపోయి వస్తాను. అక్కడ కాఫీతో కుడితి కలిపిస్తారే బామ్మా. అన్నం బదులు సున్నం పెడతారుటే, బామ్మా!" అని బెదిరిస్తూ కళ్ళు తుడుచుకుంటున్నట్లు అటు తిరిగాను.

"అదేమిట్రా ఓగాయిత్యం మాటలు! అదేమిటో నమ్మా వాడిదో మొండిపట్టు! నీదో మొండిపట్టు! వెర్రిముండనైపోయాను ఏమీ చెయ్యలేక. లాగూ, చొక్కా తొడిగి, చద్దిఅన్నం పెట్టి ఆడుకో పొమ్మన వలిసిన వయస్సు నీది. వాడట్లా మొరాయింపు. ఏమిటో ఈ వెర్రి! రామా, కృష్ణా అనుకోలేక, నిన్ను చూస్తూ ఊరుకోలేక, వాడిచేత చివాట్లు తినలేక. . . ఏదో ఈ ఘటం ఇలా పోనీరా, నాయనా!" ముక్కు చీదింది బామ్మ. మాటకు మాట అతకకుండా గంటల తరబడి మాట్లాడడంలోను పోట్లాడడంలోను బామ్మకు బామ్మే సాటి!

"వెధవకు పాతికేళ్ళ వయస్సు వచ్చినా ఆడుకో పొమ్మనవలిసిన వయస్సుట! అసలు నిన్నుబట్టి వాడు చెడిపోయాడు. నాదీ ఆడుకునే వయస్సే! పంచె, చొక్కా కట్టిపంపు!" ఉక్రోషం ఆపుకోలేక అన్నాడు నాన్న. నేను మొహం చాటుచేశాను.

"పోనీ, పాతికేళ్ళు వచ్చాయి. ఆ వయస్సులో జరగవలిసిన ముచ్చట్లు జరగాలి అనవేంరా? ప్రయోజకుడైనవాణ్ణే వెధవా, కుంకా అంటావు! చంటివాడంటే ఒప్పుకోవు! పెద్దవాడంటే అసలే ఒప్పుకోవు!" అంటూ బామ్మ నావైపు తిరిగింది. నాన్న నిస్సహాయంగా కనుబొమలు ముడిచి కోపంగా చూశాడు.

"ఒరేయ్! ఈ ఘటం ఇలా చెల్లిపోతుంది! మళ్ళీ నువ్వు వచ్చేసరికి బామ్మేది అని వెతుక్కో..., వెర్రి నాయనా!"

"అలాఅంటే అసలు వెళ్ళనే వెళ్ళను బామ్మా!" అంటూ మొరాయించాను.

"బావుందోయ్! బామ్మపక్కన పక్కేసుకు పడుకో. మరీ సిగ్గులేకుండా ప్లాటుఫారంమీదకూడా వెధవ ఏడుపులు! అదిగో, రైలును కదులుతూంది. కదిలి ఏడవ్వేం!" అన్నారు నాన్న.

నేను రైలును ఎక్కబోతూంటే బామ్మ చాటుగా ఒక పొట్లం చేతిలో పెట్టింది. విప్పి చూశాను. నాలుగు వందలు. ఫరవాలేదు. నా శ్రమ ఫలించింది. కాని ఎన్నివిధాల ఎత్తు వేసినా, కొనసాగక ఆ విధంగా హైదరాబాదు చేరవలిసివచ్చింది.

"ఊఁ కొట్టవోయ్, చందమామా. నిద్రమొహం నువ్వూనూ!"

"ఊఁ."

"చాలు. వింటున్నావన్నమాట."

"నేనేం వినటంలేదు."

"అబ్బే! నీ చెవులే వింటున్నాయి. అవే ఊఁ కొడుతున్నాయి. అంతేనా?" అన్నాడు సారథి.

'వట్టి మొండిమనిషి' అనుకుంది వసంత.

ఎలాగయినా అంత మహానగరంలో జీవితం ప్రశాంతంగా గడపడానికి అవకాశం తక్కువ. ఉద్యోగం ఇచ్చిన పెద్దమనిషి మా నాన్నకు దూరపు బంధువు. వరసకి నాకు మామయ్య. వాళ్ళింట్లో, పెళ్ళికాని పిల్లలుంటే, నన్ను చూసి ఆయన మోజుపడితే, ఆ పిల్లలు మోహపడితే అబ్బో బోలెడంత గ్రంథం తయారవును. తరవాత మనకి ఫ్రీ బోర్డింగు, లాడ్జింగు వచ్చేవి. కాని ఆయనకు అలాంటి ఆడపిల్లలెవరూ లేరు. అంతా చీమా చిటుకూ. ఉద్యోగం చూపించిన మూడోనాడే ఆ పెద్దమనిషి నన్ను తన ఇల్లు వెడల నడిపించాడు. అప్పుడు మనకి ఇంకో గది చూసుకోవలిసిన అవసరం తప్పలేదు. అసలే ప్రశాంత వాతావరణాన్ని కాంక్షిస్తానేమో జనసమ్మర్దం గల మామయ్యగారిల్లు నేనుకూడా ఇష్టపడలేకపోయాను. రెండురోజులు ఆఫీసుకు సెలవుపెట్టి ఇళ్ళవేటలో పడ్డాను.

మొదటి రోజు చిక్కడ్‌పల్లివైపు ప్రయత్నం చేశాను. కాని అక్కడ కంటబడ్డ ప్రతి తెలుగువాడూ "హలో, తెలుగువారేనా? హలో, హలో!" అని వెంట పడతారనేసరికి విరమించాను. చివరిరోజు సాయంత్రం చార్మినారు దాటి జనసమ్మర్దం అంతగా లేని కొన్ని రోడ్లులవెంట నడుస్తూంటే ఓ మేడవద్ద పైభాగంలో ఓ గదిముందు "రూమ్ టులెట్" బోర్డు కనిపించి నన్నుచూసి నెమ్మదిగా హసించింది.

ఆకలిగొన్నవాడికి అందబోతున్న పాయసంలా తోచి, నేను నెమ్మదిగా లోపలికి అడుగు పెట్టాను. ముందర ఓ చిన్న వసారాలో ఓ నలభైఏళ్ళమనిషి కొద్దిగా బొద్దుగా ఖద్దరుచొక్కాలో ఉండి, "రండి, రండి!" అంటూ ఆహ్వానించాడు.

> **ప్రేమ**
>
> నేను జీవించాను. ప్రేమించాను. కనకనే ప్రపంచంలో హాయి అనుభవించాను.
>
> — షిల్లర్

"మీరు పైనున్న బోర్డు చూసుకుని వచ్చారు కదూ?" ఆయన నవ్వుతూ ప్రశ్నించాడు. నేను మాట్లాడబోతూ తెల్లబోయాను. 'కొంపదీసి లేదంటాడా ఏం ఖర్మ!' అనుకుంటూ "అవునండీ" అన్నాను.

"అంతేలెండి. ఎందుకంటే నాకా బంధువులన్న వాళ్ళెవరూ లేరు. స్నేహితుల్లా మీరు కనిపించారు కాబట్టి వస్తేగిస్తే పైనున్న బోర్డు చూసి వచ్చిఉండాలి."

అతని కలుపుగోలుతనం వన్నాశ్చర్యపరిచింది.

"సరే, ఎక్కడ పనిచేస్తున్నారు?" ఆయన మళ్ళీ అన్నాడు.

నెమ్మదిగా గుక్కతిప్పుకొని "ఏదో ప్రయివేటు కంపెనీలెండి!" అన్నాను నెమ్మదిగా.

"సరేలెండి. ఇక్కడ ప్రయివేటు, పబ్లికు అనేదేముంది? అంతా ఒకటే. ఇంతకుముందు ఎక్కడ ఉండేవారు?"

ఆయన ప్రశ్నలు నాకు చిరాకు కలిగిస్తున్నాయి. మాట మార్చాలని ప్రయత్నించాను. "మరి రూము చూపిస్తారా?"

"కాస్సేపాగాలి, ఇది దుర్ముహూర్తం. మధ్యాహ్నమే ఖాళీ అయింది. ఇదిగో, సాయంత్రానికి మీరు వచ్చారు. పైగా, గది నింకా పెళ్ళికూతురులా అలంకరించలేదు." ఆయనేదో చెబుతూనేఉన్నాడు. నేను గది అంతా పరీక్షగా చూడడం మొదలుపెట్టాను.

"ఏమంటారు?" అన్నా డాయన.

నేను ఉలిక్కిపడ్డాను, అంతలో తమాయించుకుని విననందుకు తిట్టుకుంటూ "ఏమనమంటారు?" అని ఎదురుప్రశ్న వేశాను.

"భలే చమత్కారులేనే! అబ్బో! సరే, ఇక్కడనించి బస్సులుండవు. రిక్షాలుంటాయి. చార్మినారుదాకా వెళ్ళి బస్సెక్కాలి."

"అన్నట్లు హైదరాబాదులో ఆనందనిలయాలూ, ఆడపిల్లలూ ఇవేమీ వర్ణించలేదేం?" వసంత హఠాత్తుగా అడిగింది.

"పానకంలో పుడకలాగ అడ్డుప్రశ్న వెయ్యకు. నాకు చిరాకు. అవన్నీ ఇక్కడ అప్రస్తుతం. అయినా హైదరాబాదు ఎర్మన తెలియని ఆంధ్రుడు ఉండడు నీలాంటివారు తప్ప." ఎకసక్కెంగా అన్నాడు సారథి.

వసంత మాట్లాడలేదు.

"సరే. మూతి ముడుచుకుంటే ఎలా? నన్ను చెప్పనియ్యి" అన్నాడు సారథి.

"నేనేం మీ నోరు ముయ్యలేదుగా! దాని ఇష్టంవచ్చినట్లు దాన్ని వాగనియ్యండి" అంది వసంత.

"కాదు. నువ్వు నోరు మూసుకుని కూచుంటే నా గొంతుక్కి ఏదో అడ్డం పడ్డట్టుంది. సరేగాని..."

మేమిలా మాట్లాడుకుంటూంటే ఒక చిన్నపిల్ల కాఫీ తీసుకువచ్చింది. ఇంటిఇల్లాలు జ్ఞానవంతురాలు కావచ్చు అనుకున్నాను.

"మామయ్యకు దణ్ణంపెట్టు, శ్యామా!" అన్నా డాయన. అన్నట్లు మరిచాను — ఆయన పేరు దేవనాథరావు.

"బావుంది."

"బావుండే ఉంటుంది. ఆ అమ్మాయి పెద్ద పెద్ద కళ్ళతో అమాయికమైన చూపులతో ఎర్రగా, సన్నగా, పొడుగ్గా ఒక ఆరేళ్ళ వయస్సు ఉండిఉంటుంది. పట్టు ఆకుపచ్చని పరికిణీ, దానిమీద బుట్టలున్న చిన్న జాకెట్టూ, చిన్నచిన్న జడకుచ్చులూ, అప్పుడే విరుస్తున్న ఎర్రగులాబీలా ఎర్రని చెక్కిళ్ళతో లక్క పిడతలాంటి ఎర్రని నోరుతో చాలా ముద్దువచ్చింది. నేను దగ్గిరికి తీసుకున్నాను. నెమ్మదిగా జుట్టు సవరిస్తూ "నీ పేరేమిటి, శ్యామా" అన్నాను.

ఆ పిల్ల పక్కున నవ్వి "శ్యామీ" అంది ముద్దుగా.

"అంటే, అదే శ్యామల. మరి గది చూస్తారా?" అంటూ లేచా డాయన.

తరవాతి గంటలో గది కుదిరిపోయింది. చిన్న గది రెండు కిటికీలు. ముందు బాల్కనీలా కొంత స్థలం వసారాలోంచి మెట్లు. బాత్‌రూమ్ వగైరా వగైరా ముప్ఫయి రూపాయలు అద్దె. ఇంకొకరిని చేర్చుకోకూడదు. ఇల్లు చూపించేటప్పుడు మాత్రం ఆయన ఫక్తు ఇంటాయనలా వ్యవహరించాడు.

"అసలు మిమ్మల్ని చూస్తూనే మా ఇంట్లో ఉండవలిసినవారుగా భావించాను" అన్నా డాయన, నేను సామాను తెచ్చుకోడానికి పోబోతూంటే.

గదిలో చేరిన మూడోనాడు నాన్నదగ్గిరనించి

ఉత్తరం. . . "అంతా తిరుపతి వెళుతున్నాం. బెజవాడదాకా వచ్చి రేణిగుంట పాసింజరులో కలు."

సెలవుకాగితం చేతపుచ్చుకుని ఆఫీసరు ఎదట నిలబడ్డాను. ఆయన పెట్టినవి తిని, చివరికి సెలవు గ్రాంటుచేయించుకుని బయటపడ్డాను. బయటికి వచ్చి ఋణం దులుపుకుంటూంటే కోల్లర్కు ప్రసాదరావు అడిగాడు, "ఏం సారథీ, ఏం కథ?" అని.

"అబ్బే, ఆయన పెట్టినవి దులుపుకుంటున్నానయ్యా, స్వామీ! భలే కమ్మగా పెట్టాడులే. మొహం మొత్తిపోయినా మొహం వాచేలా బ్రతిమాలి మరీ పెట్టాడు. అయినా తిరుపతి అనగానే ఏడుస్తూ అయినా ఇచ్చాడు" అన్నాను నవ్వుతూ. అయినా మా మామయ్యగారి పలుకుబడి చూస్తే

ఇద్దరం నవ్వుకున్నాం.

ఇంటికి వచ్చి బట్టలు సర్ది గది తాళంవేసి ఇంటాయనతో చెబుదామని అక్కడ తచ్చాడాను. ఎవరూ లేరు.

"ఎవరు కావాలి?" అని వినిపించింది లోపలినించి. బహుశా ఆయన భార్య కావచ్చును.

"అబ్బే! తిరుపతి వెళుతున్నాను. ఆయన లేరా?" అన్నాను తడబాటుగా, ఆ గొంతు ఇదివరకెక్కడో విన్నదిలా ఉంటే ఆలోచిస్తూ.

"లేరు. నేను చెబుతాను. వెళ్ళచ్చు" అందామె లోపలినించే.

* * *

తిరుపతినించి వచ్చిన తర్వాత మరునాడు, ఈజీచైర్లో (ఇంటివారి ఫర్నిచరు) పడుకున్నాను గుండు తడుముకుంటూ. నే నసలు గుండు చేయించుకోనన్నాను. కాని నాన్న, అమ్మ ఈ విషయంలో ఏకమై మంగలవాడికిచ్చి జుట్టు తీయించేశారు.

ప్రయాణాన్ని గురించి ఆలోచిస్తూండగా తలుపు చప్పుడయింది. తల అటు తిప్పాను. శ్యామా!

"ఎవరూ, మామయ్యే!" శ్యామా గుర్తుపట్టలేదు.

"నేనేనమ్మా ... రా!" ఈమధ్య నేనిచ్చే చాక్లెట్లతో అది నాకు బాగా చనువయింది.

"ఇదేమిటి, మామయ్యా?" అంది కూడా తెచ్చిన ఏదో పళ్ళెంపైన అరిటాకు కప్పింది బల్లమీద పెడుతూ.

"ఏమిటది?" అన్నాను అరిటాకు తీస్తూ.

"పిన్ని ఇమ్మంది. సున్నిఉండలు." శ్యామా లక్క పిడత నోరు తెరిచి చెప్పింది.

'ఇవంటే నా కెంత ఇష్టమో ఈ ఇంటావిడకెలా తెలుసు? వచ్చి పదిరోజులయినా ఆవిణ్ణి ఎక్కడా చూడటమే పడలేదు!'

"గుండు చేయించుకున్నావేం, మామయ్యా? భలే గుండు! చవిమిడి గుండు!" అంది గంతులు వేస్తూ, గుండు తడుముతూ శ్యామా.

నేను గబుక్కున తల తిప్పి చూశాను.

"తప్పు, శ్యామా. దీనికి దణ్ణంపెట్టుకో. నేను దేవుడి దగ్గిరికి వెళ్ళొచ్చాను" అన్నాను.

ఆ అమ్మాయి కళ్ళు మూసుకుని చిట్టిచేతులు రెండూ జోడించి బుద్ధిగా దణ్ణంపెడుతూంటే

AC 33 TL

# నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది






వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి. నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు అవసరమైతే మళ్ళీ వేసుకోండి పిల్లలకు: ఒక బిళ్ళ. లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) తయారు

దగ్గిరికి తీసుకున్నాను.

హఠాత్తుగా కళ్ళు విప్పి శ్యామి అడిగింది: "ఇంక చాలా, మామయ్యా! మరి నిజంగా దేవుడి దగ్గిరికి వెళ్ళివచ్చావా? మా అమ్మ కనిపించిందా, మామయ్యా? వస్తానందా, మామయ్యా?"

'ఆఁ!' అనబోయి ఆగిపోయాను. ఆ పిల్ల అడిగిన ప్రశ్న అర్థం అయేసరికి తల దిమ్మెరపోయినట్లయింది.

ఆ పిల్ల దిక్కమొహంపెట్టి అటూ ఇటూ చూస్తూ "ఏమంది, మామయ్యా? వస్తానందా? ఈ కొత్త అమ్మ ఏమీ బావులేదు, మామయ్యా. కొడుతుంది. తిట్టుతుంది. మా అమ్మని తొందరగా రమ్మని చెప్పావా, మామయ్యా!" అని ఏడ్చెయ్యటం మొదలుపెట్టింది.

మాతృప్రేమకరవైన ఆ నిర్భాగ్యురాలిని చూస్తుంటే నాలో ఏదో కెలికినట్లయింది. ఆ క్షణాన ఆ పిల్లని నా హృదయకవాటాలకు దగ్గిరగా తీసుకున్నాను.

"శ్యామీ!" అన్నాను నెమ్మదిగా. "నేను పెద్ద దేవుడిదగ్గిరికి వెళ్ళలేదమ్మా! ఇంకో చిన్నదేవుడి దగ్గిరికి వెళ్లాను." కళ్ళు మూసుకుని శ్యామి తల [illegible] అన్నాను. "ఈసారి పెద్దదేవుడి దగ్గిరికి వెళ్ళివస్తుంటు మీఅమ్మని పంపెయ్యమని చెబుతానమ్మా." నా కనుకొలుకుల్లో నీళ్ళు నిలిచాయి.

"ఏడవకు, మామయ్యా. నా కేడుపు వస్తూంది."

నేను తేరుకుని అన్నాను:

"లేదమ్మా. ఈసారి ఆ పెద్దదేవుడు పంపకపోతే మనిద్దరం కలిసి ఆ దేవుణ్ణి చితకామతకా తన్నేద్దాం. ఏం?"

"బాగా గట్టిగా తన్నేద్దాం, మామయ్యా." ఆ పిల్ల నేను చెప్పడంతో పిడికిళ్ళు బిగించింది. కాని మరుక్షణంలో ఏడుపుమొహంపెట్టి, "దేవుణ్ణి కొట్టకూడదటగా, మామయ్యా!" అంది.

చంటిపిల్లల మనస్తత్త్వం [illegible] ఎలా ఉంటుందో [illegible] కాని నెమ్మదిగా ఆ పిల్లను [illegible] "బిస్కట్ తింటావా, శ్యామీ?" అని లేచి అలమారుదగ్గిరికి వెళ్ళాను.

ఆ పిల్ల వెళ్ళిపోయింది. నేను ఆలోచిస్తూ అలాగే ఉండిపోయాను. పసితనంలో తల్లి మరణం ఏదో అసహజంగా తోస్తుంది పిల్లలకి. దానికి తగ్గట్టే బంధువుల పరామర్శలతో చితికిపోతుంది ఆ హృదయం. కనబడని దేవుడిమీద నాటినుంచే కసి. నిజం తెలిసినవాడు ఆ పిల్ల ఎంతహృదయావేదన పొందుతుందో! దానికితోడు సవతితల్లి అనాదరణ. ఏదో ఓ క్షణాన "తల్లి చచ్చినదానా" అనకుండా ఉండలేదు చితికిన మనస్సుతో. చిన్నతనంలోనే కష్టాలు తట్టుకోగల వయస్సులేని శ్యామి. కష్టాలు కాలగర్భంలో దాగిపోతాయి. అవి భరించడం కాలం నేర్పుతుంది. కాని శ్యామి ఆ కష్టాలు తట్టుకునేందుకు ఇంకా వయస్సు పోవాలి. ఇంతకీ ఆ సవతితల్లి ఎవరో?

ఆలోచనల్లోంచి ప్రస్తుతానికి వచ్చేసరికి అక్కడ లేదు శ్యామి. నాలుగు రోజుల తరవాత నేను మెట్లు దిగి వస్తున్నాను. వసారాలో కూర్చునిఉన్నాడు దేవనాథరావు. పక్కన కింద కూర్చుని శ్యామి 'అఆ'లు దిద్దుతూంది.

"రండి! రండి!" ఆహ్వానించాడాయన నిండు నవ్వుతో. నేను చెప్పులు విడిచి ఆయన చూపించిన కుర్చీలో కూర్చున్నాను. ఆయన శ్యామి వెన్నుమీద చెయ్యివేస్తూ "దీనికి చదువంటే భలే శ్రద్ధండీ. పొద్దుటినించి అలాగే దిద్దుతూంది" అన్నాడు. నేను నవ్వి ఊరుకున్నాను.

మనిషి విచిత్రంగా ఉంటాడు. బొజ్జ. నల్లటి మొహంమీద స్ఫోటకమచ్చలు. ఎర్రటికళ్ళు. వికృతమైన కనుబొమలు. చూసేవాళ్ళకుదుర్మార్గుడుగా కనిపిస్తాడు. కాని మనిషి ఎంతో మంచివాడు. శ్యామి పలక వదిలేసి నా ఒళ్లో చేరింది.

"అనూ! ఇంకో కాఫీ" అని ఇంట్లోకి కేకవేశాడు.

"నాకేం వద్దండీ. అలా బజారుకు వెళ్ళివస్తానని."

"ఫరవాలేదు! ఫరవాలేదు! కూచోండి. బజారేం పరిగెత్తదు. కాస్త కాఫీ తీసుకు పోవచ్చు. బజారు పరిగెత్తే రోజులు వచ్చాయంటే, [illegible] ఏదో రావాలి." అందులో హాస్యమేమిటో నా [illegible] పడలేదుగాని, ఆయన పడిపడి నవ్వసాగాడు. శ్యామి ఆశ్చర్యంగా ఊగుతున్న ఆయన బొజ్జకేసి చూస్తూంది.



వికాసం

ఫోటో—సి హెచ్. ఆంజనేయులు

(గుంటూరు—4)

నెత్తిమీద పిడుగు పడ్డట్టయింది! ప్రపంచం అంతా గిర్రున నా తలచుట్టూ ప్రదక్షిణం చేస్తున్నట్లు, ప్రళయాలన్నీ ఏకమై వచ్చినట్లు అనిపించింది. దగ్గిర అవుతున్న అడుగుల చప్పుడుతో తల ఎత్తి చూశాను.

"అనూరాధ!"

ఆశ్చర్యంతో నిర్ఘాంతపోయాను. తల తిరిగిపోతూంది. అనూరాధ! ఇక్కడ ఆయనకు కాఫీ [illegible] కాఫీ తీసుకుని సహజంగా వస్తున్నదల్లా ఉన్నట్టుండి నన్ను చూసి కంపించింది.

"కాఫీ తీసుకోండి. అదేం? అలా ఉన్నారేం!"

నేను సర్దుకున్నాను. "అబ్బే! . . . [illegible] కొద్దిగా . . . ఊఁ! ఏదో తలనొప్పి." నా మాటలు తడబడుతున్నాయి.

"భలేవారే! అయితే కాస్త పోగండి. అనాసిన్ తెస్తా."

ఏనుగుగున్నలా గునగునా నడిచిపోతున్న దేవనాథరావుని చూస్తే అసహ్యం వేసింది. తల వంచుకుని కూర్చున్నాను.

"తలనొప్పిగా ఉన్నా కాఫీ వద్దన్నమాట! ఇవేం మొహమాటాలండీ. నా తమ్ముళ్లాంటివారు!" చనువుతో కూడిన అధికారం. ఎందుకో తెలియదు ఆ క్షణాన్నించీ దేవనాథరావు పీక పిసికెయ్యాలన్నంత కోపం!

కాఫీ అక్కడ పెట్టేసి, అడుగులు తడబడుతూంటే మాట్లాడకుండా అనూరాధ లోపలికి వెళ్ళిపోయింది. ఆ నడకలో తడబాటు, తొందరపాటు స్పష్టంగా కనపడుతున్నాయి.

మనస్సులో అస్పష్టమైన ఆలోచనలు. అంతా గందరగోళం! గజిబిజి! అయితే అనూరాధేనా ఆ సవతితల్లి!

ఆయనేదో చెబుతున్నాడు. ఏదీ మనస్సుకు పట్టడం లేదు. శ్యామీ, ఆయనా అస్పష్టంగా కనిపిస్తున్నారు. ఏదో మత్తుగా ఉంది.

'లయ్యా, అదీ సంగతి. ఏమంటారు?"

నేనేం వినిపించుకోవటంలేదని ఆయన గమనించి నట్లులేదు. నేను పేలవంగా చిరునవ్వు నవ్వాను.

"అదండీ పాలిటిక్స్. అంతా పాలిటిక్స్. అలా అనడం ఓ పాలిటిక్స్!" ఆయన ఒక్క క్షణం నన్ను పరిశీలనగా చూసి, "మీరేదో సరిగా లేనట్లున్నారు. ఇప్పుడు బజారేం వెళతారు! పైకి వెళ్ళి పడుకోండి. పదింటికి మా పిల్ల లేపుతుంది. అందాకా కాస్త రెస్టు . . ."

ఆయన అన్న మాటలు వెనకాల వినపడుతూనే ఉన్నాయి. "అదేంమనిషో, అనూ! ఇప్పటిదాకా బాగానే ఉన్నాడు. ఇప్పుడిప్పుడే! ఇదేమిటి నువ్విలా ఉన్నావు? మనింట్లో ఇద్దరు పేషెంట్స్ అన్నమాట! వద్దు [illegible]రోలంటే వినవు. వెళ్లారగట్ల నాలుగింటికి [illegible]నదానివి రాత్రి పన్నెండింటికికాని పక్కజేరవాయె. ఆరోగ్యం, అనూ ఆరోగ్యం!"

ఇంక దూరమయ్యాయి. బహుశా ఆరోగ్యం మీద ఒక లెక్చరిస్తాడేమో. నేను విసురుగా తలుపు తోసుకెళ్ళి వాలుకుర్చీలో పడుకుని విశ్రాంతిగా కళ్ళు మూసుకున్నాను.

"వసంతా! లే. తెలతెలవారుతూంది. మూడయింది. మంచు కురుస్తూంది. లోపల పడుకుందాం" అన్నాడు సారథి.

"కుదరదు. మిగతా కథ చెప్పితీరవలసిందే."

"తెల్లారిపోతుంది. రా! నా మాట విను. జబ్బు చేస్తుంది."

"నేను వినను. ఇలా వచ్చి కూర్చుని మిగతా కథ చెప్పండి. చెప్పేవరకు నన్ను తాకకండి."

"భార్యశీలం భర్త శంకించే కేసులు విన్నాంకాని, వసంతాదేవీ, భర్త శీలం భార్య శంకించడం ఇంతవరకు వినలేదు. కిందికి పోదాం. మరీ అంత మొండిపట్టయితే ఎలా?"

'ఇంక ఎంత చెప్పినా వినదు!' అనుకున్నాడు సారథి, వసంత అటు తిరిగి పడుకోడం చూసి.

"వసంతా, మా అమ్మవుగదూ."

"కాదు, భార్యనుకాని. తాకకండి" అంది వసంత.

"అన్నట్లు, మరేనండి మర్చిపోయాను గదండీ! భార్యను తాకకూడదాండీ!"

(సశేషం)